29న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 27 : నిరుద్యోగ యువతి, యువకులకు కలెక్టరేట్‌లో ఈ నెల 29న జాబ్‌మేళా ను నిర్వహిస్తున్నామని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ చదివిన ఆసక్తి గల యువతీయువకులు WWW.NIC.GOV.IN PORTALలో రిజిస్టర్ చేసుకొని ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే జాబ్‌మేళాకు హాజరు కావాలని, ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 9866465024, 7386809422లలో సంప్రదించాలని సూచించారు.

సెప్టెంబర్ 1న జిల్లా స్థాయి జూ. అథ్లెటిక్స్ క్రీడా పోటీలు

శామీర్‌పేట, ఆగస్టు 27 : మేడ్చల్ జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ కార్యదర్శి స్టాండ్లీ జోన్స్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్ జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల ఎంపిక తూంకుంట మున్సిపాలిటీలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే అండర్-14, 16, 18, 20 బాలబాలికలకు పరుగు పందెం, జంపింగ్, త్రోయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా తరపున ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు సెప్టెంబర్ 1న ఉదయం 7 గంటలకు తెలంగాణ క్రీడా పాఠశాల తూంకుంటలో 9849612733 రాజశేఖర్ కు రిపోర్ట్ చేయాలని కోరారు.

సుప్రీం కోర్టు ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేయడంతో అల్వాల్ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

న్యాయమే గెలిచింది..

ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరుతో బీఆర్ఎస్ నేతల్లో సంబురాలు

మల్కాజిగిరి, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నా రు. మంగళవారం అల్వాల్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక ఎమ్మెల్సీ కవితపై తప్పుడు కేసుపెట్టి జైలులో పెట్టారని అన్నారు. ఎట్టకేలకు న్యాయం గెలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, నాయకులు అనిల్‌కిశోర్, విజయ, శేఖర్, శోభన్‌బాబు, యాదగిరిగౌడ్, మోసిన్, రహమత్‌ఖాన్, అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో..

జవహర్‌నగర్, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జవహర్‌నగర్ బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్ మేక లలితాయాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇవ్వడం బెయిల్ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల భాస్కర్, గున్న సంధ్య, గణేశ్, తెలంగాణ జాగృతి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే జైలుకు పంపారు..

ఉప్పల్, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేయడంపై చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ స్వాగతించారు. రాజకీయ కక్షతో జైలుకు పంపిన వారికి చెంపపెట్టులాంటిందన్నా రు. న్యాయమే గెలుస్తుందని, లక్ష్యం కోసం కష్టాన్ని భరించిన కవితకు అండగా ఉంటామన్నారు. ఆధారాలు లేకుండా జైల్లో పెట్టి వేధించడం బాధాకరమన్నారు. బెయిల్ మంజూరు చేసిన కోర్టుకు ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, ఆగస్టు 27 : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలపాటి వరమణి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.51 వేల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే అతనికి అందజేశారు. సీఎంఆర్ఎఫ్‌ను పేద ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపా డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సరసం మోహన్‌రెడ్డి, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

'రాంకీ' అక్రమ కట్టడాలను సహించం : తాసీల్దార్

జవహర్‌నగర్, ఆగస్టు 27: నిబంధలకు విరుద్ధంగా రాంకీ యాజమా న్యం అక్రమ కట్టడాలు చేపడితే స హించేది లేదని కాప్రా తాసీల్దార్ సుచరితా హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని డంపింగ్‌యార్డు లో రాంకీ యాజమాన్యం ప్రధాన రహదారిని ఆక్రమిస్తూ అక్రమ కట్టడాలు చేపట్టింది. విషయం తెలుసుకున్న తాసీల్దార్ సుచరితా ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో కలిసి అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూ ముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు న మోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఓ స్రవంతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రసాయి, సిబ్బంది పాండు, సాయి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా..

రామంతాపూర్,ఆగస్టు 27 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధురాచారిటబుల్ ట్రస్టు ఎప్పుడు అండగా ఉంటుందని మధురాచారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రామంతాపూర్ జిల్లా పరిషత్‌హైస్కూల్‌లో విద్యార్థులకు ప్లేట్లు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు అందజేశారు. అనంతరం రాగిడి మాట్లాడుతూ.. గత 26 సంవత్సరాలుగా మధురాచారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సూరంశంకర్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని కల్యాణోత్సవం..

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ కృష్ణానగర్‌లోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, స్వామివారికి ఊయల సేవ, స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి , భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. – *కాప్రా, ఆగస్టు 27*



నోటీసులను ఉపసంహరించుకోవాలి..

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలసి రెవెన్యూ శాఖ నుంచి వచ్చిన నోటీసుల గురించి వివరిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, ఆగస్టు 27: రెవెన్యూ శాఖ ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ భారతీనగర్ కాలనీ వాసులు రెవెన్యూ శాఖ నుంచి ఇండ్లను కూల్చివేస్తామని నోటీసులు రావడంతో ఎమ్మెల్యేను కలిసి వివరాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1996లో అల్వాల్ గ్రామ పంచాయతీ ఏర్పడిందని, 1996లో భారతీనగర్‌లో స్థలాలు కొనుగోలుచేసి ఇండ్లు కట్టుకున్నారని అన్నారు. ఇండ్ల క్రమబద్ధీకరణ కోసం బీఆర్ఎస్‌కు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖ నుంచి ఇండ్లను కూల్చి వేస్తామని నోటీసులు రావడంతో ఇండ్ల యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాకు ఫోన్ చేసి వెంటనే రెవెన్యూ శాఖ అధికారులు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవడంతో పాటు సమస్యను పరిష్కరించాలని కోరారు. అల్వాల్ తాసీల్దార్‌కు ఫోన్‌చేసి అన్ని నిబంధనలతో ఇండ్లను కట్టుకున్న వారికి సహకరించాలని కోరారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ సాయిదత్తకాలనీలో కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, బాక్స్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అనిల్‌కిశోర్, కిరణ్, సుధాకర్, శ్రీనివాస్, మోహన్ రావు, ఇబ్రహీం, సద్దాం, కవిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

- శ్రావణమాసం సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సతీమణి మమతారెడ్డిలు మంగళవారం మల్కాజిగిరిలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. వారివెంట మాజీ కార్పొరేటర్లు జగదీశ్‌గౌడ్, మంజులగౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

శామీర్‌పేట, ఆగస్టు 27 : అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుంటుంబీకుల కథనం ప్రకారం ... రాజస్థాన్‌కు చెందిన రాకేశ్ సిర్వీ(35) బతుకుదెరువుకోసం హైదరాబాద్‌కు వచ్చాడు. తుర్కపల్లిలో నివాసం ఉంటూ కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పుల బాధలు ఎక్కువయ్యాయి. దీంతో మనస్తాపానికి గురైన ఆయన తన నివాసంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

దొంగ అరెస్టు..

ఘట్‌కేసర్,ఆగస్టు 27: దొంగతనం కేసులో నిందితుడిని ఘట్‌కేసర్ పోలీసు లు అరెస్టు చేసి రి మాండ్‌కు తరలిం చారు. పోలీసుల వి వరాల ప్రకారం.. గత నెల 31న ఘట్‌కేసర్, బాలాజీ నగర్‌లో నివా సం ఉండే మహ్మద్ అక్రమ్ మల కిపేటలో ఉండే బంధువుల ఇంటికి వెళ్ళాడు. ఈనెల 2న మంద జాంగీర్ అనే వ్యక్తి ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదును దో చుకెళ్లాడు. ఈనెల 26న ఘట్‌కేసర్ బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్ప దంగా తిరుగుతుండగా అనుమానం తో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో దొంగత నం విషయం బయటపడింది. అతడి నుంచి బంగారు ఆభరణాలు, నగదును రికవరీ చేశారు.

రెడిమిక్స్ వాహనం ఢీ.. ముగ్గురికి గాయాలు

పీర్జాదిగూడ, ఆగస్టు 27: రెడిమిక్స్ వాహనం.. ఎదురుగా వస్తున్న బొలెరోను ఢీ కొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. మేడిపల్లి పోలీసులు కథనం ప్రకారం.. మంగళవారం ఉదయం ఇబ్రహీంపట్నం రాయప్రోల్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చెంగిచర్ల మేకల మండికి బొలెరో వాహనంలో వస్తున్నారు. కాచవాని సింగారం గ్రామంలోని మూలుమలుపు వద్ద ఎదురుగా వస్తున్న రెడిమిక్స్ వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో డ్రైవర్ ఈశ్వర్, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని ప్రైవేటు దవాఖానకు తరలించారు.

కాలనీల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే బండారి

కాప్రా, ఆగస్టు 27 : ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు చేపట్టడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ సమీపంలోని సాయిసుమ ఎన్‌క్లేవ్‌లో రూ.32లక్షలతో చేపట్టే డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని కాలనీల్లో డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరా లైన్ల ఏర్పాటు, తదితర పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీశ్, మేనేజర్ రోహిత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాప్రా డివిజన్, ఎల్లారెడ్డిగూడ సమీపంలో రూ.32లక్షలతో చేపట్టే భూగర్భడ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ స్వర్ణరాజు

బీఆర్ఎస్ అధ్యక్షుడి పదవిని దళితులకు కేటాంచాలి..

ఉప్పల్, ఆగస్టు 27 : నాచారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడి పదవిని దళితులకు కేటాయించాలని కోరుతూ నాచారం డివిజన్‌కు చెందిన ఆ పార్టీ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు టేకులపల్లి రాంచందర్ మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈమేరకు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో బీసీలు, ఓసీలు అధ్యక్షులుగా పనిచేశారని, ఈసారి ఎస్సీలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుడిగా, పార్టీలో సీనియర్ నాయకుడిగా తనకు అవకాశం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

పెద్దచెరువు ఎఫ్టీఎల్‌ను రీ సర్వే చేయాలి

ఉప్పల్, ఆగస్టు 27 : రామంతాపూర్ పెద్దచెరువు ఎఫ్టీఎల్‌ను రీ సర్వే చేయాలని మహేశ్వరీనగర్ కాలనీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. పెద్ద చెరువు బఫర్ జోన్‌లో మహేశ్వరీనగర్‌ను చేర్చినట్లు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువును సందర్శించి, సమగ్ర నివేదికను రూపొందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, బాబు రావు, రాంమల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలోని సమస్యలు పరిష్కరించాలి

ఉప్పల్, ఆగస్టు 27 : నాచారంలోని పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన రహదారి నుంచి యూబీ కంపెనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నాలా ట్రంకు లైన్‌లో పూడికతీత పనులు చేపట్టాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కోరారు. ఈమేరకు మంగళవారం ఆమె.. నాచారం ఐలా కమిషనర్ ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాబానగర్ వెళ్లే దారిలోని పారిశ్రామిక ప్రాంతం రోడ్డు అధ్వానంగా ఉందని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్య లు పరిష్కరించాలన్నారు.

గోపూజ సకల దేవతారాధనతో సమానం

నేరేడ్‌మెట్, ఆగస్టు 27 : గోమాతను పూజిస్తే సకల దేవతలను ఆరాధించినట్లేనని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఏబీ రవీంద్రారెడ్డి అన్నారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసీ వెంకటరమణా చార్యులు మంగళవారం గోపూజ నిర్వహించి, లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు, వేదపండితు లు పూజా సంకల్పం పఠించారు. కార్యక్రమంలో వేణుగోపాల చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, భక్తులు జోగేశ్ కు మార్, నాగరాజు, సత్యం, గణేశ్, రవీందర్, శ్రీనివాసచారి, దేవి, మా ధవి, రేఖ, శ్రీదేవి, లలిత, ప్రభాకర్ శర్మ, సునీత, వరదరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమావేశం..

మల్లాపూర్, ఆగస్టు 27 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులపై కార్పొరేటర్ జె. ప్రభుదాస్ ఇంజినీరింగ్ అధికారులు డీఈ రూప, ఏఈ ప్రవంతిలతో సమావేశం ఏర్పాటు చేశారు. రాజీవ్‌నగర్ పార్కులో ఓపెన్ జిమ్, భక్షగూడ కాలనీ, మంగపురం, వెంకటేశ్వరనగర్, తిరుమలనగర్ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం, ఓల్డ్ మీర్‌పేట్‌లో మహిళా భవనం నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.

కబ్జాలను కూల్చివేయాలి..

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి..

మల్కాజిగిరి/నేరేడ్‌మెట్, ఆగస్టు 27: చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మౌలాలి, వినాయకనగర్ డివిజన్ల కార్పొరేటర్లు సునీతాశేఖర్ యాదవ్ , రాజ్యలక్ష్మిలు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు.. వేర్వేరుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని బండ చెరువులో అక్రమ కట్టాడాలు, ఆర్‌కేహెచ్ఎస్ కాలనీలోని పార్కు కబ్జాలను కూల్చి వేయాలని కోరారు. హైడ్రా ఏర్పాటుతో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని చెరువులు, పార్కులు, నాలాలను కబ్జాచేసి నిర్మించిన భవనాలను తొలగించాలని హైడ్రా కమిషనర్‌ను కోరారు.

– వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. ఒకప్పుడు బండ చెరువు 102 ఎకరాలు ఉండగా నేడు 45 ఎకరాలు మాత్రమే ఉందని, భూ ఆక్రమణ దారులు చెరువులు, కుంటలను ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మించుకున్న వారి నిర్మాణాలను కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను కలిసి కోరారు. బండ చెరువును కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకలు

తూంకుంట మున్సిపాలిటీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. తూంకుంటలో మార్వాడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళశారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించగా, దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో దాదాపు 4 పాఠశాలల చిన్నారులలో శ్రీకృష్ణ జనంపై ప్రదర్శన నిర్వహించారు.

– *శామీర్‌పేట, ఆగస్టు 27*

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

బోడుప్పల్, ఆగస్టు27: నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు బోడుప్పల్ బల్దియా మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ తెలిపారు. మేడ్చల్ ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేటాయించిన రూ.1.20కోట్ల ప్రత్యేక నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం డిప్యూటీ మేయర్ స్రవంతికిశోర్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. 1,4,6,13,17,18,23 డివిజన్లలో కమ్యూనిటీ హాల్స్ భవననిర్మాణ, భూగర్భడ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

LOST ORIGINAL DOCUMENT

I, Smt. Ramya have misplaced my original Sale Deed Doc. No: 3472 of 1993 for all that property bearing plot 64 in Sy. No. 667 & 670 situated at Uppal Kalan Village, Uppal Mandal, Medchal Malkajgiri Dist and the same is not traceable. The document is in the name of Smt. G. Vijaya kumari my deceased mother. Kindly return the same if found. Mobile No. **+91 78932 99069** Findees will be suitably rewarded.

PUBLIC NOTICE

The general public is hereby informed that Sri Rachala Venkata Ramana, S/o. Sri R. Ramakrishna, R/o. H.No. 5-358, S.R. Naik Nagar, Near Kanakadurga Temple, IDA, Jeedimetla, Qutubullapur, Medchal-Malkajgiri District is purchasing all that property bearing Plot 64 in Sy. No. 667 & 670 situated at Uppal Kalan Village Uppal Mandal, Medchal Malkajgiri Dist. bearing Sale Deed Doc. No. 3472 of 1993 at SRO Uppal from Smt. Chatala Ramya, W/o. Sri Chatala Prabhakar, D/o. Late N. Srinivasa Rao, aged about 23 years, Occ: House Wife, R/o. H.No. 4-50-275, Maqdum Nagar, Balanagar, Balanagar, Township, Ranga Reddy District-500037. The Property is in the name of Late G. Vijaya Kumari who died in the year 2000 and Smt. Ramya being the sole legal heir.
Therefore all persons Claiming an interest in the said property or any part thereof by way of sale, gift, lease, inheritance, exchange, mortgage are hereby required to make the same known to the undersigned at his below mentioned office address within 7 days from the date hereof, failing which it will be presumed/construed that there are no claims over the property and the sale transaction will be finalized by my client and no further claims shall be entertained thereafter and the said sale will be completed, without any reference to such claim and the same, if any shall be considered as waived.

Sd/- T.S.S. Krishna, Advocate
Office: H.No. 8-3-167/A/29, Vikaspuri Colony, Near A.G's. Colony, Hyderabad-500038.
Mobile: 7396970010,
Email: tsskrishna@gmail.com

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది..

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 27 : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత సాల్వేరు వెంకటేశం ఉద్యోగ విరమణ అభినందన సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశం దంపతులను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, విద్